# GOVERNMENT DEGREE COLLEGE, SHANTHINAGAR

GADWAL–509126,

Jogulamba Gadwal Dist.,Telangana State

# MANA URU MANA CHARITRA

**MYVILLAGE:** CHINNA POTHULAPADU

**MANDAL:** MANOPAD **DISTRICT:** JOGULABAGADWAL

## STUDENT STUDY PROJECT 2022-23

SUBMITTED

TO

TELANGANA SAHITYA ACADEMY, HYDERABAD

&

COMMISSIONER OF COLLEGIATE EDUCATION, HYDERABAD

SUBMITTEDBY:

| S.No | Name oftheStudent | RollNo: | Group |
|---|---|---|---|
| 1 | U. USHARANI | 20033089445021 | BZC |

SUPERVISOR

P.Jiva Jayaraja Guru

(CollegeCoordinator)

Principal

PRINCIPAL
GOVT. DEGREE COLLEGE.
SANTHINAGAR-509126
JOGULAMBA GADWAL (Dist.)

# GOVERNMENT DEGREE COLLEGE

JOGULAMBA GADWAL DIST

SHANTHINAGAR

TOPIC : MANA URU MANA CHARITRA

VILLIAGE : Chinna pothulapadu

PREPARED BY : U. Usha Rani

మా ఊరు చిన్న పోతులపాడు గ్రామం మనోపాడు మండలం జోగులాంబ. గద్వాల జిల్లాకు చెందినది.

## జల వనరులు

వాగులు మా గ్రామంలో దాదాపుగా చాలా వాగులు ఉన్నాయి అందులో చిన్న సన్నవాగులు కూడా ఉన్నాయి ఈ వాగుకు ఎల్లూరు వాగు. లేదా బుడ్డవాగు లేదా పెద్దవాగు అని పిలుస్తారు.

ఇది తూర్పు నుండి పడమర వైపుకు ప్రవహిస్తుంది ఈ వాగు పైన కర్నూలు to మనోపాడు పోవడానికి రహదారి వంతెన నిర్మాణం జరిగింది అలాగే ఈ వాగులో ఉండే నీరు వ్యవసాయానికి కూడా ఉపయోగిస్తారు చాకలి వాళ్ళు బట్టలు ఉతకడానికి ఇంకా పిల్లలు కోలాహలం చేయడానికి ఇలా అన్ని విధాలుగా ఉపయోగ పడుతుంది.

ఊరికి దక్షిణం వైపున ఉంది తూర్పు RDS కాలువ కు అనుసంధానముగా కాలువ నిర్మాణం జరిగింది.

RDS ఇది కర్నాటక రాష్ట్రంలో రాయచూర్ జిల్లా నుండి నిర్మాణం జరిగింది. దాని ద్వారా వ్యవసాయం చేయుటకు త్రాగుటకు ఉపయోగిస్తారు పూర్వం గ్రామస్థులు వ్యవసాయం చేసేవారు అనివార్య కారణాల వలన ఈ కాలువ వ్యవసాయం పూర్తి వేయడం జరిగింది అందుకు కారణం కొంత మేరకు రాజకీయ కారణం భూస్వాముల తిరుగుబాటు వలన ఆపి వేయడం జరిగింది.

మా ఊరిలో నాలుగు బావులు ఉన్నాయి అందులో
రెండు బావులు ఊరి మధ్యలో ఉన్నాయి మరి రెండు బావులు
ఊరి చివరలో ఉన్నాయి

వాటి పేర్లు 1) పెద్దబావి 2) చంద్రబావి 3) ఊరి మధ్యబావి

పెద్దబావి ఈ బావి చాలా ప్రాముఖ్యమైనది దాదాపుగా
చాలా సం||రాల చరిత్ర ఉంది ఇది ఊరికి దక్షిణం వైపున
ఉంటుంది ఇది పెద్దవాగు అంచుకు ఆనుకొని ఉంటుంది అలాగా
ఇందులో మూడు బావులు ఉంటాయని గ్రామ పెద్దల అంటారు

ఈ బావి నీరు త్రాగటానికి ఉపయోగించే వారు
ఇందులో నీరు తాగటానికి గ్రామంలో ఉండే తక్కువ కులాలవారు
వెళితే వారిని బావిలోకి దిగనిచ్చేవారు కాదు. ఈ బావిలో
దేవతా మూర్తుల విగ్రహాలు ఉంటాయని గ్రామ పెద్దల
అభిప్రాయం దానిలో ఒక వైపున గుడి కూడా నిర్మాణం
చేయబడి ఉంది

ఈ బావిని వ్యవసాయానికి ఎక్కువగా ఉపయోగించేవారు
వ్యవసాయ పనులకు కాలినడకన వెళ్ళేవారు ఎక్కువగా ఈ
ఈ బావి నీరు ఉపయోగించేవారు.
ఈ బావి నీరు గొలుసు చక్రం ద్వారా పైకి తోడుకొనేవారు

ఇది ఊరి మధ్యలో ఉంది ఇందులో నీరు త్రాగుటకు
అవసరాలకు వాడుకోవడానికి ఉపయోగించేవారు ఇది ఒక
సామాజిక వర్గం వారికి చెందినది అని వారు ఇది దానికి
చుట్టూ కంచె కట్టి ఉంచారు
ఇప్పుడు ఈ బావులలోని నీరు త్రాగడానికి పనికిరావు

ఇది ఊరి చివర పెద్దవాగులా ఉంటుంది దానిని మాజీ సర్పంచు అయినట్టువంటి రాజశేఖరావు దానిని వేయించి గ్రామ ప్రజలకు వాడుకోవడానికి పైపు లైనే ద్వారా గ్రామంలోకి వేయించారు ఒకప్పుడు బోరు బావులు లేక ప్రజలు బాలా ఇబ్బందులు పడేవారు

## వనరులు

మా గ్రామంలో వ్యవసాయ భూములు ఉన్నాయి ఈ గ్రామంలో దాదాపుగా 1500 ఎకరాలకు పైగా భూమి ఉంది అందులో వ్యవసాయానికి ఎక్కువగా ఉపయోగ పడుతుంది కొంత మేరకు బీడు భూములు ఉన్నాయి మాగ్రామంలో వ్యవసాయం చేయడానికి బాలా సారవంతమైన భూములు ఉన్నాయి ఇక్కడ నల్లరేగడి నేలలు ఎక్కువగా ఉన్నాయి

గ్రామంలో కొంత మేరకు ఉప్పుడి భూములు ఉన్నాయి అవి వ్యవసాయానికి ఉపయోగ పడవు

గ్రామంలో ఎక్కువ శాతం చిన్న సన్నకారు రైతులు ఉన్నారు దేవాలయాలకు సంబంధించి కూడా ఉన్నాయి

మునిదుకు. అంజనేయ దేవాలయంకు కొంత మేరకు భూములు ఉన్నాయి

## చారిత్రక అంశాలు

గ్రామ పంచాయితీ గురించి తెలియాలి అంటే ఒక అప్పుడు గ్రామాలు లేని కాలంలో సంస్థానాల పరిపాలన ఉండేది దాని తరావత చిన్న చిన్న పల్లెలుగా ఏర్పాటు అయ్యాయి అప్పుడు మాగ్రామం యొక్క గ్రామంలో

కలిసి ఉండేది అది పొలుకులపాడుగా ఉండేది దాని
తరువాత

ఆంధ్ర రాష్ట్రం ఏర్పడినప్పుడు 1994 లో పంచాయితీ రాజ్
చట్టాని పార్లమెంట్ 73వ రాజ్యాంగ సవరణకు అనుగుణంగా
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నూతన పంచాయితీ రాజ్
చట్టాన్ని అనుసరించింది.

దాని ద్వారా గ్రామాలు గ్రామ పంచాయితీలుగా
ఏర్పాటు కావడం జరిగింది.

అప్పుడు ఊరిని పొలుకులపాడుగా పిలిచేవారు
పంచాయితీ రాజ్ చట్టం వచ్చిన తరువాత కూడా దానికంటే
ముందుగానే ఒకటిగా ఉన్న ఊరు రెండుగా చీలిపోయింది.

పెద్దపొలుకులపాడు చిన్నపొలుకులపాడు

ఇలా చిన్న పొలుకులపాడు విడిపోయిన గాని పరిపాలన
అధికారులు మాత్రం రెండు గ్రామాలకు ఒక్కరే ఉండేవారు
అలా దాదాపు ముగ్గురు సర్పంచులు ఏర్పాటు అయ్యి
పరిపాలన చేశారు

అందులో 1. భామిరెడ్డి, 2. వెంకటరామిరెడ్డి,
3) జనార్ధనరావు ఇలా వీళ్ళు ముగ్గురు ఉమ్మడిగా రెండు
గ్రామాలకు సర్పంచులుగా చేశారు.

తరువాత కానుగుణంగా రెండు గ్రామాలలో జనాభ
పెరగడం వలన ఎవ్వరికి సంబంధించిన సర్పంచు
ఆ వూరికి ఏర్పాటు చేశారు దాదాపుగా 35 సం॥రాల కాలం
పొలుకులపాడుగా ఉన్న ఊరు రెండుగా చిన్న పెద్ద అని
విడిపోయింది. అలా విడిపోయి నప్పటు

నుండి ఇప్పటి వరకు 7 మంది సర్పంచులుగా పని చేశారు ఇప్పుడు చాలా మార్పులు వచ్చాయి రోడ్లు ఇండ్ల నిర్మాణాలు త్రాగు సాగు నీటి సౌకర్యాలు ఇలా చాలా మార్పు చెందడం జరిగింది.

గ్రామాలలో దేవాలయాలు అయితే మా గ్రామంలో చాలా దేవాలయాలు ఉన్నాయి శివాలయం, ఆంజనేయ స్వామి, ఈదమ్మ, సుంకులమ్మ, మారెమ్మ, నల్లపోచమ్మ, మౌలాలి స్వామి, దర్గా, మసీదు, చర్చి, ఇలా దైవమందిరాలు ఉన్నాయి. పండుగల సమయాలలో ఈ దేవాలయాలు ఎంతో అందంగా అలంకరించబడి చూడడానికి అందంగా కనిపిస్తాయి. హిందువులు వారి ప్రాంచీన నవ భావాన్ని ఉట్టిపడేలా మందిరాన్ని నిర్మాణం చేశారు ఈదమ్మ, నల్లపోచమ్మ దేవాలయాలు ఊరికి బయట ఉన్నాయి. ఎంతో ఇష్టదైవంగా ఆంజనేయస్వామి కూడా ఆరాధిస్తారు.

మా గ్రామంలో పాత దిబ్బలు లేవు గాని పాత నిర్మాణం ఒకటి ఉంది అది కొండా రెడ్డి బురుజు అంటారు అది ఊరి మధ్యలో నిర్మించడం జరిగింది దాని మధ్యలో ఒక పెద్ద వేప చెట్టు ఉంది. ఆ రోజుల్లో ప్రతి గ్రామానికి

గ్రామంలో ప్రజలు చాలా సంతోషంగా జీవనం కొనసాగిస్తున్నారు. చాలా సంతోషంగా ఉంటారు ఎక్కువ మంది ప్రజలు కలిసి కట్టుగా ఉంటారు ఇరుగు పొరుగు వారిని చాలా ప్రేమగా పలకరిస్తూ సొంత వారిగా భావిస్తారు.

చాలా ప్రత్యేకతలు గాంచినవిగా ఉంటాయి అని పెద్దలు చెప్పారు

పొలాలపాడు జొన్నలు సుందరాలలాగ ఉంటాయి అని సామెత ప్రజలు అందరు ఇలా ఆహార పంటలలో పని చేసి అక్కడ తెచ్చుకున్న ధాన్యం ద్వారా వంట చేసుకొని ఆహారం తినేవాళ్ళు

మా గ్రామం అయినటువంటి చిన్న పొలాలపాడు గ్రామంలో దాదాపు 10 వ్యక్తులు ఉన్నారు చాకలి వారు చాకలి వారు కూడా ఉన్నారు వారు తమ జీవనం కొనసాగించు దానికి గ్రామంలో ఉండేవారి బట్టలు ఉతికేవారు వారు చాలా తక్కువగా ఉంటారు దొరక్తే వారు ప్రాధాన్యత కలిగి ఉంటారు

వడ్రంగి పని చేయువారు కూడా గ్రామంలో ఉన్నారు. వారు గృహ నిర్మాణానికి కావలసిన పనిముట్లు కిటికీలు దర్వాజలు ఇలా చాలా వస్తువులు తయారు చేస్తారు.

వ్యవసాయం చేయు భూస్వాములు, పయిండార్లు కూడా చాలా వరకు ఉంటారు

·అలాగే సాధారణ వ్యవసాయ కూలీలు కూడా గ్రామంలో చాలా మంది ఉంటారు. వారి ద్వారా వ్యవసాయ పనులు చేయిస్తారు

వ్యవసాయం అనేది దేశానికి వెన్నుముకలాంటిది ఇది చాలా ప్రముఖ్యతలు గలది.

గ్రామాలలో పెద్దైన పనులు గాని పంచాయితీలు గాని జరగాలంటే వారి ఆధీనంలో జరగాలి.
జమిందారి వ్యవస్థ వారిలో జరుగుతూ ఉండేది.

వారు కూడా గ్రామాలలో ఉంటారు వారి పని బట్టలు ఉతకడం ఇస్త్రీ చేయడం అప్పటిలో వారు కూడా బాగా బానిసలుగా ఉండేవారు. ఇప్పుడు వ్యవసాయం చేస్తూ తమకు నచ్చిన ఉద్యోగాలలో వ్యాపారాలలో పని చేస్తున్నారు

SC, BC, OC మైనారిటీ వారు వారు కూడా బాలా తక్కువగా అంటరాని వారుగా చూసేవారు వారిని కూడా బాలా వరకు గ్రామాలలో ఉండనిచేవారు కారు బాల్యంలో నాళ్ళ (ఆగని జన్మల సామాజిక వర్గాల వారిలో పెత్తనం బలాయించిన వారిని బాగా బాధలు పెట్టేవారు వారు వెట్టిచాకిరి ఎక్కువగా చేసేవారు

వారు వ్యవసాయ కూలీలుగా పని చేసేవారు.

## ఆర్థిక అంశాలు

మా గ్రామంలో పండించే పంటలు పూర్వ గ్రామంలో ఎక్కువగా ఆహార ధాన్యాలు పండించేవారు ఎక్కువగా వరి, మొక్కజొన్న, జొన్నలు, సజ్జలు, కొర్రలు, శనగ, వేరుశనగలు పొగాకు. మినుములు ఇలా ఎక్కువగా ఆహార ధాన్యాలు పండించేవారు

మా గ్రామంలో పండించే పంట జొన్నలు

గ్రామంలో ఉండే పెద్దవారు అనగా ఊరి మధ్యలో ఉండే రచ్చబండ మీద కూర్చుంటారు ఒకరి విషయాలు ఒకరు చెప్పుకొని వారి బాధలు కష్టాలను పంచుకుంటారు ఒకరు ఒకరికి ఆపద వచ్చిన అందరు కలిసి సహాయం చేసుకుంటారు

అరుగులపై గంటల తరబడి ముచ్చట్లు తరుగని అనురాగాలు సంతోషాన్నిచ్చే సహవాసాలు చల్లగా ఉన్న పొలాలు ఆరుబయట మంచాలు కమ్మని గాలి కునుకులు ఇదిరా మా ఊరి అందాలు

మా గ్రామంలో చాలా సామాజిక వర్గాలు ఉంటాయి. ఒక్కొక్క వర్గాన్ని సంబంధించి ఆయా పనులు చేసేవారు.

కోమటివారు(వైశ్యులు)! వారు వ్యాపారాన్ని చేస్తారు అలాగే అంగడి కిరాణం అమ్ముతూ జీవనం కొనసాగిస్తారు. వీరి. వారు కూడా ఉన్నారు వారి వివాహ సంప్రదాయాలు కూడా వేరే విధంగా ఉంటాయి

రెడ్డి సామాజిక వర్గం! - వారు గ్రామాలలో 1/4 వ భాగం వారు కూడా వ్యవసాయం చేస్తారు. ఎక్కువగా భూమి కలిగిన వారిగా వారిని పరిగణిస్తారు. వారు కూడా చాలా మంది ఉన్నారు ఒకప్పుడు గ్రామం అంతా వారి చేతిలో ఉండేది. బడుగు బలహీన వర్గాల వారు వారి గృహాలలో పనిచేసేవారు వారికి ఉండే పశు సంపదను కాచేవారు.

వీధి దీపాలు ప్రతి గ్రామంలో చాలా ప్రాముఖ్యత
సంతరించుకుంటాయి.

వీధి దీపాలు పల్లె ప్రగతికి. చాలా తోడ్పడుతుంది.
పడెవారు.

అందు చేత గ్రామం ప్రజలందరూ వారి వారి పనులు
త్వరగా ముగించుకొని విశ్రాంతి తీసుకునేవారు

తెలంగాణ రాష్ట్రం ద్వారా వచ్చే దావిర వాటి అభివృద్ధి
కార్యక్రమాలు. మరమ్మతులు చేస్తారు.

ప్రతి సంవత్సరం 25,000/- నుండి 80,000/- దాకా
మెంటనేస వస్తుంది.

గ్రామంలో పల్లె ప్రగతి ద్వారా ఎని వనాలు ఏర్పాటుచేశారు
వాటి ద్వారా గ్రామాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేవారు
వ్యాపారాలు, చిన్న సన్నకారు రైతులు వారికి తగిన
వ్యాపారాలు, అనగా కూరగాయలు, పెసికెము, బట్టలు
వ్యాపారాలు చేయువారు కూడా ఉన్నారు.

ఈ వ్యాపారాల నూనె వ్యాపారం, దుకాణదారులు చిన్న
వ్యాపారవేత్తలు చాలా మంది గ్రామంలో ఉన్నారు.

ఈ వ్యాపారాల ద్వారా వారి వారి జీవనం కొనసాగిస్తు
-న్నారు. ఒకరికి ఒకరు కలిసి కట్టుగా పని చేస్తారు.

గ్రామంలో అందరూ కలిసి చేయు పండుగలు
ఉన్నాయి అవి జాతీయ పండుగలు రాష్ట్ర స్థాయి పండుగలు
కూడా జరుగుతాయి.

అడ్డంగా పెట్టి ఒమాయిలా చల్లివారు పూర్వంలా వ్యవసాయం అంతా కూడా నియమ నిబంధనలు పాటిస్తూ చేసేవారు

గొర్రెలు గ్రామాలలో చాలా మంది పెంచుకుంటారు గొర్రెలు ప్రతి ఇంటి ఒకటి రెండు లేదా అంతకంటే ఎక్కువ ఉండేవి అలాగే కొంతమంది కలిసి గ్రూపులుగా ఒక గుంపుగా వరవడి గొర్రెలు పెంచేవారు.
వాటి ద్వారా వ్యాపారం చేసేవారు.
వాటిని తినుటకు కూడా ఉపయోగించేవారు అలాగే వాటి పాల ద్వారా కూడా వ్యాపారం చేయువారు.
వాటిని అడవులలో లేదా గ్రామాలలో ఊరం బయట గుంపులు గుంపులుగా పెంపకం కూడా పెంచేవారు
కోళ్ళ పెంపకం కూడా ఒక్కొక్కరి దగ్గర చాలా ఉండేవి.

పాఠశాలకు విద్యుత్ సౌకర్యం దాదాపుగా 30 సం॥రాల క్రితమే ఏర్పడింది.
ఈ విద్యుత్ ఏర్పాటు కావడం వలన విద్యార్థులకు చాలా ఉపయోగకరంగా ఉంది.
ఎందుకనగా ఉపాధ్యాయులు విశ్రాంతి తీసుకోవడానికి విద్యార్థులకు కూడా ఉపయోగపడుతుంది.
రాష్ట్రప్రభుత్వాల ద్వారా విద్యావిషయాలు ప్రసారం చేసే TV కార్యక్రమాలు చూడడానికి వారికి సహాయం పడుతుంది.

పూర్వం వ్యవసాయం చేయడానికి కరెంటు అసలు కాదు
పూర్వం వ్యవసాయం చాలా బాగా చేసేవారు ఇది చాలా
కష్టంగా చేసేవని. అలాగే వ్యవసాయ పనిముట్లు
కూడా ఉండేవి కాదు చాలా గ్రామాలలో కరెంటు ఉండేది
కాదు. ఎందుకనగా చిన్నపల్లెలో దూర ప్రాంతాలలో
విద్యుత్ సౌకర్యం ఉండేది కాదు.

వ్యవసాయం చేయు రైతు వారు చీకటిలో లేచి
వెన్నెల యొక్క వెలుగులో వారు పొలాలకు వ్యవసాయం
కొరకు వెళ్ళేవారు రైతులు చీకటి పడక ముందేవారు
పనిముట్లు సిద్ధంగా ఉంచుకున్నవారు

వారు ఎక్కువగా పశువులలో, జంతువులలో
ఆధారపడి వ్యవసాయ చేసేవారు.

రైతులందరూ చీకటి పడక ముందే పొలాలో నుండి
గృహాని వచ్చేవారు. వారు వెలుతురు ఉండగానే వారి
పనులు అని చక్కపంచేవారు.

పాడి పంటలు చాలా జాగ్రతగా చేసేవారు
పాడి పంటలు రైతులు అందరూ కలానుగుణంగా చాలా
చక్కగా పండించేవారు

విత్తనాలు కరెక్టు సమయంలో నేలలో వేసేవారు
అందరూ కలిసి మెలసి పంట పొలాలలో పనిచేసేవారు
భూమిలో వేసి విత్తనాలు వేసేటప్పుడు ఒక గుడ్డను

ఎడ్ల బండ్లు గుర్రపు బండ్ల ద్వారా వ్యాపారం చేయుంకారు.

గ్రామంలో ఐకమత్యం ఉండేది అందరూ దాని పైన ఆధార పడేవారు.

## ప్రస్తుతం ఇప్పుడు

ఇప్పుడు పారిశుద్ధ్య వ్యవస్థ కొంతవరకు చాలా బాగుంది. వ్యవసాయ ఆధారిత యంత్రాలు పనిముట్లు అన్నీ అందుబాటులో ఉన్నాయి

గ్రామ రవాణా సౌకర్యం కూడా కొంత మేరకు విస్తరింపజేయడం జరిగింది. పారిశుద్ధ్యం కూడా చాలా అభివృద్ధి జరిగింది గ్రామం అనిష్టపుల్లా రోడ్లు నిర్మాణం కాలువలు ఏర్పాటుచేశారు బస్సు సౌకర్యం కూడా ఉంది.

వీధి దీపాల ద్వారా చక్కగా అలంకరించబడి ఉంది.

ఇలా చాలా ప్రగతి జరగటం, పల్లెప్రగతి ఇంకా ఆనందాని అభివృద్ధిని గ్రామంలో చేసింది.

గ్రామాలలో కయుక్తం కుమ్మం. రెడ్డి. వెలమ స్వల్పం. లంబాడి. వారి వారి వృత్తులు ఉంటాయి.

గ్రామాలలో ప్రధాన వృత్తి వ్యవసాయం వ్యవసాయం దేశానికి వెన్నుముక.

వ్యవసాయం చేయు రైతులు వారికి కావలసిన వ్యవసాయ పనిముట్లు వారికి నచ్చిన వారి దగ్గర కాని పనిముట్లు

త్రాగు నీరు, రోడ్లు పల్లెప్రగతి హరితహారం కార్యక్రమాలు
చాలా చక్కగా జరిగాయి
ప్రతి ఇంటికి త్రాగునీటి సౌకర్యం జరిగింది ఇప్పుడు
గ్రామ సర్పంచుగా పని చేస్తున్న V రాజశేఖర గారి
ఆధ్వర్యంలో ఇవి అన్ని జరిగాయి.
గ్రామానికి ఒక మంచి గుర్తింపు వచ్చింది మా గ్రామం ఇప్పుడు
మండలంలో ఒక మంచి గుర్తింపు లభించింది.
పూర్వం పని చేసినవారు కూడా వారివారికి తగ్గ
అభివృద్ధి కార్యక్రమాలు చేశారు
ఇలా పని చేసిన వారు అందరూ గ్రామాన్ని అభివృద్ధి పథం
వైపు నడిపారు.

గ్రామం పారిశుద్ధ్యం అప్పటిలో చాలా హీనంగా ఉండేది.
అనగా వీధి దీపాలు లేక ప్రజలు చాలా ఇబ్బందులు
పడేవారు కిరోసిన దీపాలు ఎక్కువగా ఉపయోగించే వారు
వ్యవసాయాని విద్యుత్ లేక పశువుల ద్వారా మనుషుల
ద్వారా వ్యవసాయ పనులు కొంత వరకు చేసేవారు.
రోడ్లు కూడా ఉండేవి కాదు కాలువలు కూడా
ఉండేవి కాదు.

ఎక్కడ చూసిన బురద గుంటలు ఉండేవి.
రవాణా సౌకర్యం కూడా ఉండేది కాదు కాలినడకన ఒక
ప్రాంతం నుండి మరొక ప్రాంతం వరకు ప్రయాణాలు

పల్లె ప్రజలందరూ వారి వారి కులమతాలకు అతీతంగా
పండుగలు జరుపుకుంటారు.

గ్రామంలో జరిగే ప్రత్యేక పండుగ మౌలాలి స్వామి దర్గాని
చాలా భక్తి శ్రద్ధలతో గ్రామ ప్రజలందరూ జరుపుకుంటారు

గ్రామ చరిత్ర- ప్రముఖ వ్యక్తులు, రాజకీయ నాయకులు

గ్రామంలో చూసే ప్రముఖ వ్యక్తులు ఉన్నారు కాని వారు గ్రామానికి
చాలా ఉపయోగ పడ్డారు.

ఒకప్పుడు గ్రామం చాలా దీన స్థితిలో ఉండేది ఎక్కడ
చూసిన మట్టి దారులు, కొన్ని అని సమస్యలు ఉన్నాయి.
కాని కొందరు రాజకీయ నాయకులు వారి పరిపాలనలో
గ్రామాన్ని చాలా అభివృద్ధి చేశారు.

దాదాపుగా 7 మంది సర్పంచులు పరిపాలించగా వారి
పరి పాలనలో ఒకొకరు రాజకీయ వ్యవస్థ ఒకోరకంగా
గ్రామంని మార్చింది.

ప్రభుత్వం పరిపాలనలో ఉన్నప్పుడు గ్రామాభివృద్ధి
చాలా ఒకటిగా రోడ్డు. మురికి కాలువలు త్రాగునీటి
సౌకర్యం లాంటివి జరిగాయి.

వారి కాలంలో రైతులు కూడా చాలా బాగుపడ్డారు
రామానాయుడు గ్రామ సర్పంచుగా ఉన్న కాలంలో
ఇది జరిగింది

ఇప్పుడు గ్రామం మరింత బాగుంది దాదాపుగా 90%.
గ్రామం అభివృద్ధి జరిగింది.

ఆసక్తి చూపుతారు చదువుకుంటే చదువున్న వ్యక్తి ఆ ఇల్లు, ఆ దేశం చాలా బాగుంటుంది అని పెద్దలు అంటారు దాదాపుగా గ్రామంలో 100% మంది జనాభకు అక్షరాస్యత గలవారు 89% ఉన్నారు

నిరుద్యోగం ఈ కాలంలో చూస్తే ప్రపంచాన్ని పట్టి పీడిస్తున్న అతిపెద్ద భూతం నిరుద్యోగం చదువుకున్నారు కానీ చదివిన వారి చదువులకు సంబంధి ఉద్యోగం లేక ప్రజలు చాలా బాధపడుతున్నారు 99% అందరూ చదువుకున్నవారు ఉంటే దాదాపు అందరు నిరుద్యోగంలో కూరుకుపోయారు.

నిరుద్యోగులు అందరు వారు తమకు నచ్చిన రంగాలలో పని చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు ప్రవేట రంగాలలో వారికి ఇష్టం లేక పోయిన వారు తమ జీవనం కొనసాగిస్తున్నారు గ్రామ యువత ప్రభుత్వ ఉద్యోగాలకోసం ఎదురు చూస్తున్నారు.

## తెలంగాణలో ఉద్యమం - పునర్నిర్మాణం

తెలంగాణ ప్రజలు, వారి హక్కులు హరించిపోతున్నాయి తెలంగాణ ప్రజలు, ఆంధ్రరాష్ట్రం వారిపై పోరాటం చేసి తెలంగాణ ఏర్పాటు చేసుకున్నారు.

ఈ విధంగా ప్రతి గ్రామం ప్రతి జిల్లా తెలంగాణ ఉద్యమం మొదలైంది.

ఈ తెలంగాణ ఉద్యమం ద్వారా చాలా ఉపయోగాలు మా గ్రామానికి జరిగాయి.

హిందువులు, ముస్లింమే, క్రిస్తవులు వారు వారి వారి మత పండగలను బాలా గౌరవంగా గౌరవిస్తు వాటి గురించి తెలియ జేస్తారు.
ఈ కులం. మతం అనే భేదం గ్రామంలో ఏమి ఉండదు వివిధ సామాజిక వర్గాల మధ్య పలకరింపులు అభిప్రాయములు బాలా బాగుంటాయి. ఏమి కష్టం వచ్చిన వాళ్ళకి వారు ఏమి భేదం లేకుండా సహాయం చేసుకుంటారు. కులమతాల భేదం లేకుండా అక్క బావ వదిన అన్న అంటూ వరసలుగా పలకరించుకూంటారు.
పని చేయునప్పుడు కూడా అందరూ కలిసి ఉంటారు

## సాంస్కృతిక అంశాలు

మా గ్రామానికి అంటూ ఏమి ఆటలు ప్రత్యేకంగా లేవు అందరూ ఎక్కువగా క్రికెట్ ఆడుతారు
చిన్న పిల్లలు ఎక్కువగా దాగుడుమూతల ఆడుతారు. బిళ్లంగోడు వంటి ఆటలు కూడా ఆడుతారు అందరూ కలిసిమెలిసి ఈ క్రీడలలో పాల్గొంటారు
గ్రామంలో జాతరలు అంటూ ఏమి లేవు గాని సం॥ రానికి ఒక పర్యాయం మౌలాలి స్వామి దర్గా చేస్తారు అందులో గ్రామ ప్రజలందరూ పాల్గొంటారు అంగరంగా వైభవంగా జరుపుతారు
గ్రామంలో బాలా మంది అక్షరాస్యత గల వారున్నారు ప్రతి ఒక్క ఇంటికి 2. బొప్పున చదువుకున్నవారున్నారు చదువు బాలా ప్రాధాన్యత సంతరించుకున్నది కనుక అందరు చిన్న పిల్లలను చదువుకొవరానికి బాలా

ఉండే వారి దగ్గర తీసుకొంటారు
ఒకరికి కావలసిన వస్తువులు మరొకరు సహాయంగా తీసుకుంటారు. అన్ని వృత్తుల వారు ఐక్యంగా కలిసి మెలిసి ఉంటారు

## సాంస్కృ సామాజిక అంశాలు

గ్రామాలలో ఉండే కులాలు మతాల మధ్య చాలా మంచి అనుబంధం ఉంటుంది

పెద్దవాళ్ళ నుండి చిన్నవాళ్ళ వరకు అందరూ కలిసి మెలిసి ఉంటారు

గ్రామంలో ఉండే రెడ్డి సామాజిక వర్గం అలాగే BC వెలమ రెడ్డి వంటి వారు అందరూ ఒకే రీతిగా మామ, అత్త, బాబాయ్ అంటూ అనురాగంతో ఉంటారు

అన్ని కులాల ప్రజలు

మతాల మధ్య చాలా తేడాలు ఉంటాయి అయినప్పటికి అందరూ కలిమెలసి ఉంటారు

అన్ని మతాలవారు కలిసి చేసే పండుగలలో జాతీయ రాష్ట్రీయ పండుగల నియమాలలో వారు అందరూ కలిసి మెలిసి జరుపుకుంటారు. అలాగే వారు తమ మతాన్ని గూర్చిన జరుపుకునే సమయంలో వేరే వేరే మతాలవాళ్ళని ప్రేమతో వాళ్ళను ఆహ్వానించి వారు చేసిన పిండి వంటలు వాళ్ళ తినిపిస్తారు. అందరూ కలిసి మెలిసి ప్రేమతో పలకరించు కుంటారు.

గ్రామ చరిత్రను సేకరించడం కోసం నేను ముందుగా మా తల్లిదండ్రులను సంప్రదించాను. వారు ఇచ్చిన సమాచారాన్ని ఆధారంగా చేసుకుని గ్రామ చరిత్ర రాయటం ప్రారంభించాను. తరువాత మా గ్రామంలో ఉన్న వృద్ధుల నుండి కొంత సమాచారాన్ని సేకరించాను అదే విధంగా గ్రామ రెవెన్యూ అధికారి (V.R.O) గారిని కూడా సంప్రదించాను. వారు ఇచ్చిన సమాచారాన్ని ఆధారం చేసుకుని గ్రామ చరిత్ర రాయడం జరిగింది.

తెలంగాణ ఉద్యమం గ్రామ ప్రజలకు ఒక నిదర్శనంగా నిలిచింది

తెలంగాణ వస్తే మనకు వ్యవసాయ భూమి వస్తుంది అలాగే త్రాగటానికి, సాగు చేయడానికి నీరు వస్తుంది మన పిల్లలు అందరూ బాగుపడుతారు అని భావించారు.

తెలంగాణ వస్తుంది కాబట్టి మన పిల్లలు బాగా చదువుకోవాలి అని వారు వారి పిల్లలను పాఠశాల కళాశాలకు పంపించారు.

వారికి రాష్ట్రంలోనే కాదు గ్రామంలో కూడా ఏమి హక్కులు రావాలో వస్తాయి నా అందరూ తెలుసుకున్నారు. రాజకీయ పరంగా కూడా చాలా ఎదగడానికి ఉపయోగ పడింది

ఇలా అనేక విషయాల్లో తెలంగాణ ఉద్యమం గ్రామం పై ప్రభావం చూపింది.

తెలంగాణ వస్తే త్రాగటానికి, సౌకర్యం జరిగింది. గ్రామంలో రోడ్లు, కాలువలు, కోళ్ళ పెంపకం, త్రాగు నీరు, రైతులకు డబ్బు, చెట్లు నాటం అని సౌకర్యాలు ఉన్నాయి. ఇప్పుడు ఇలా చాలా మార్పు ఉండడం జరిగింది.